**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు

### కాల్పులకు తెగబడ్డ పాక్ బలగాలు


**శ్రీనగర్,ఏప్రిల్25:** జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్‌ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టు-గా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది.


సంపుటి : 1 | సంచిక : 265 | శనివారం 26-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# పాక్ పౌరుల జాబితా... పంపండి..

**- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం - అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు**

**ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాల్రను కోరారు. ఆయా రాష్ట్రాల్ర ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.**



**న్యూఢిల్లీ,ఏప్రిల్25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాల్రను కోరారు. ఆయా రాష్ట్రాల్ర ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల్ర ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల్ర ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

**ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

**యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**



**సిద్ధిపేట,ఏప్రిల్ 25:** తెలంగాణ ఉద్యమానికి సిద్ధిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్ధిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్ధిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్ధిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

**బెంగళూరు,ఏప్రిల్25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

**ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం**


**శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్**



**శ్రీనగర్,ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు.

## అమెరికా కోసమే నానా గడ్డి కరిచాం...

**- ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం - పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు**



**లాహోర్,ఏప్రిల్25:** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డి కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది.

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

**వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు**

**బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్ 25: రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు.

## కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

**లష్కరే కమాండర్ అల్తాఫ్ హతం**

**శ్రీనగర్,ఏప్రిల్25:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు- దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు- గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది. ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ- సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది.

## ఉద్యమకారుల బయోడేటా నమోదు సేకరణ ప్రారంభం




**యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 25**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

### ఎండి అఖిల్ పాషా




**యాదాద్రి జిల్లా: వలిగొండ :తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 25**
పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా అన్నారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రమూకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా ,ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్,ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్,ఆజం, ఆరిఫ్, జాహేద్ అబ్బు,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన.



**తొవ్వ,కేసముద్రం, ఏప్రిల్ 25:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మంగారి గుడి తండాలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోర బాలికలకు బాల్యవివాహాలు,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన ఐసీపీఎస్ నరేష్ మాట్లాడుతూ.. పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ.. అమ్మాయిలు, అబ్బాయిల పెళ్లి వయస్సు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుక్త వయస్సు బాలికలు, తల్లులు,అంగన్ వాడీ టీచర్స్ బి. జ్యోతి, ఈ. రాజమణ ,జె.లలిత, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 25**
రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది .పార్టీలో చేరిన వారు కన్నెబోయిన సత్తయ్య ,బెల్లి లింగయ్య కన్నెబోయిన లింగయ్య, గుండెబోయిన నరసింహ ,కన్నెబోయిన సైదులు ,ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి ,మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ సంతోష్ చారి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులిగిల్ల పరమేష్ ,మాజీ అధ్యక్షుడు గొలుసుల సత్తి, నాయకులు భోగ భద్రయ్య, వలిగొండ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

### టిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 25**
రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వలిగొండ రామన్నపేటబిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శిమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మోసం చేస్తుందని ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపినారు. నేడు గ్రామానికి 30 నుంచి 50 ఇండ్లు ఇస్తున్నామని మభ్యపెడుతున్నారుఇండ్ల కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులని అప్లై చేసుకున్న ప్రతి వారి పేరు గ్రామసభలో చదవడం గ్రామసభలు కూడా ముగిసి మూడు నెలలు అవుతున్న నేటికీ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వకపోవడం, నేడు సర్వేల పేరుతో గ్రామాల్లో తిరగడం చాలా విడ్డూరంగా ఉంది అని తెలిపినారు. కనీసం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామంలో కూడాపూరి స్థాయిలో అమలు కాలేదు.పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కాలేదు.ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన కొన్ని బీస్ మెంట్లు కట్టినప్పటికీ వాటికి డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు,జాడ కూడా ఊసులేదు.ఇది కేవలం స్థానిక సంస్థల ఎలక్షన్ కోసం ఆడుతున్న నాటకమని ప్రజలు అంతా గమనిస్తున్నారు అని నియోజకవర్గ వ్యాప్తంగా నకరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేసిన అభివృద్ధి మాత్రమే కాన వస్తుందనిరాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సుమారు 18 నెలలు గడుస్తున్నా నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉంది అని ప్రజలు ఎలక్షన్స్ ఎప్పుడు వస్తాయా అప్పుడు కర్రు కాల్చి వాత ఎప్పుడు పెడతామని ఎదురుచూస్తున్నారు అని420 హామీలతో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినంక ప్రజలకు నమ్మి నాన్న పోస్తే వడియాలు కాలేదు అన్నట్లు నేడు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉంది అని,రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి పదిమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం ద్వారా సుప్రీంకోర్టు ఎప్పుడు వారి సభ్యత్వం రద్దు చేస్తుందో తెలవక పోయిన పదిమంది ఎమ్మెల్యేలు అయ్యో కేసీఆర్ పాలన మాత్రమే బాగుంది అని బహిర్గతంగా టిఆర్ఎస్ పార్టీలోకి రావాలని చూస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి ఏప్రిల్ 27వ తారీఖున వరంగల్ జిల్లా కేంద్రంలో 25వ వసంతం పూర్తి చేసుకోవడం సందర్భంగా కేసీఆర్ ఏర్పాటు చేసిన చలో వరంగల్ సభవైపు తెలుగు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని మండల వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని చలో వరంగల్ సభను విజయవంతం చేయాలనిపల్లివాడ గ్రామంలో నేడు పోస్టర్ ఆవిష్కరణతో పాటు టిఆర్ఎస్ దిమ్మకు కలర్ వేయించడం జరిగిందనిఏది ఏమైనా రాష్ట్ర ప్రజలు మొత్తం 6 గ్యారంటీల ప్రభుత్వం ఎప్పుడు పోతుందో అని ఎదురుచూస్తున్నారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంకణాల శేఖర్ రెడ్డి, అవనగంటి నరసింహ, కళ్లెం స్వామి, పావురాల నరసింహ, దండిగ చెందు ,దండిగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా

**బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**వాంకుడొత్ తరుణ్ నాయక్**

**తొవ్వ,కేసముద్రం,ఏప్రిల్ 25:-**



వరంగల్లో 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కేటిఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ .. పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు తరుణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల అమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బిఅర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27న వరంగల్ లో జరిగె బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజల గుండె ధైర్యమే ఈ గులాబి జెండా అన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం




**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 25:**
చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపాలిటీ కమిషనర్ ప్రసన్నరాణి అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లో ఉప్పరపల్లి రోడ్డు లో మాజీ ఎంపీటీసి, బీఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన విధానం అని ,వీరు నాయక్ ను ప్రశంసించారు.వేసవి కాలం లోవాహనదారులకు ,ప్రయాణికులకు ఎంతో మందికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రంఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధన్నసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి,మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, వినోద్ రాజ్ టౌన్ మాజీ ఉప సర్పంచ్ భద్రు నాయక్,రాజేష్,రుద్ర శ్రీకాంత్, భీమా వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్ సంతోష్ జవాన్ సుంచు శ్రవణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం

### వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి

**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, ఏప్రిల్, 25,:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారిని జ్యోతి మాట్లాడుతూ బుధరావుపేట గ్రామపంచాయతీలో సమావేశం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. దోమల వల్ల ముఖ్యంగా మలేరియా ,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు బాబు వ్యాధులు వస్తాయని నేను నిల్వ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు. దోమతెరలు, కిటికీలకు మేసులు ఏర్పాటు చేసుకోవాలి. సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని దోమల పుట్టకుండా, కుట్టకుండా చేసుకోవాలని మలేరియా పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రజిత, వైద్య సిబ్బంది గుడిషాల భాస్కర్, జ్యోతి, భార్గవి, ప్రతిభ, బుధరావుపేట అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష.

**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్25**



:కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ అడ్మిషన్ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల 27వ తేదీ ఆదివారం రోజు నిర్వహిం చనున్నట్లు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలియజేశారు. ఉదయం 10:00 నుండి 12 గంటల వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్షనిర్వహించబడుతుంది .అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు 8 9 10 తరగతులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులు మీ సేవా కేంద్రం నుండి హాల్టికెట్లను పొంది పరీక్షకు సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపాల్ ఒకప్రకటనలోతెలియజేశారhttps://<'Çs□www.telanganams.cgg.gov. i% డౌన్లోడ్ చేసుకోగలరు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్




**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 25 :**
పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీసెస్ సొసైటీ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మార్కెట్ బజార్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతులమీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్- విజయ సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమని ప్రయాణికులు రైతులకు దాహం తీర్చడం కోసం మంచినీరు అందించడం అభినందన నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆర్టిఓ నెంబర్ రావుల మురళి పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జెడ్పిటిసి సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోకల శ్రీనివ శ్రీనివాస్, పాస్టర్స్ పుల్లెంల శ్రీధర్ జాన్ వెస్లీ, జోసెఫ్ విక్టర్ పాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ,రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తోవ్వ ప్రతినిధి:ఏప్రిల్ 25**



ఈనెల 27న వరంగల్ లో జరగబోయే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండల బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి కోరారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సందర్భంగా ప్రతి పల్లెలో కార్యకర్తలు గులాబీ జెండా ఎగరవేయాలని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత విధానాలను ఈ సభ వేదికగా పార్టీ అధినాయకత్వం ఎండగడుతుందని తెలియజేశారు.

# ధరణిని బొంద పెట్టి బంగాళాఖాతంలోకి తొక్కాలి

**భూభారతి చట్టం గొప్ప చారిత్రాత్మకం - భూ భారతి చట్టం ఎంతో అద్భుతం**

**భూ సమస్యల పరిష్కారానికి ' భూ భారతి - నారాయణపురం గ్రామ భూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తా**

**మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**




**తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 25:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారతి చట్టం 2025 అవగాహన సదస్సును మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ,అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీర బ్రహ్మాచారి, ఆర్డిఓ కృష్ణవేణి తదితరులు హాజరైనారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి పిపిటి చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అమలు చేయడం సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, ఫీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 అపరాధ రుసుము వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని ,రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్లవచ్చని దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారుచేసి ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని గ్రామాలలో సర్వే చేసి హద్దులు నక్ష సిద్ధం జరుగుతుందని నారాయణపురం ,బేరు వాడ గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అవసరమైతే సీఎంతో స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి చట్టం నాలుగు గోడల మధ్యలో చేశారని చట్టం వారికి చుట్టంగా మారిందని ఎద్దేవా చేశారు. ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కారానికి అధికారుల సిద్ధంగా ఉన్నారని జూన్ రెండు నాటికి పూర్తిస్థాయిలో నూతన చట్టం అమల్లోకి రానందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తన వద్దకు వచ్చే సమస్యలు 80% భూ సమస్యలు మాత్రమే ఉండేవని సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గం తీసుకున్న గొప్ప చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అన్ని సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందని పేర్కొన్నారు.

**దరఖాస్తు చేసుకున్న రైతుకు న్యాయమైన సేవలు అందుతాయి.**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

దరఖాస్తు చేసుకున్న రైతుకు న్యాయమైన సేవలు అందుతాయని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు నూతన భూ భారతి ఆర్ వో ఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు అందజేయడం జరుగుతుందని ఈ నూతన చట్టంలో ముఖ్యంగా విప్లవం తత్వం అయిందని, ప్రస్తుత చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృతస్థాయిలో సహాయం అందుతుంది అన్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని గ్రామ మండల డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలలో దరఖాస్తులను పరిశీలించి ఎవరి పరిధిలో ఉంటే వారు పరిష్కరించడానికి నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని ఈ తరుణంలో ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించుకోవడం జరుగుతుందని, ఎవరికి కేటాయించిన సమయాలలో వారు పక్కాగా సమస్య పరిష్కరిస్తారని విప్లవాత్మకమైన ఈ పథకం ద్వారా సామాన్య రైతు ప్రతి ఒక్కరు న్యాయమైన ఉచిత సేవలు తర్వాత గతిన పొందుతారని సూచించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సూచనలను మేరకు గ్రామ సభలు నిర్వహించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

**భూ భారతి చట్టం తీసుకురావడం చాలా సంతోషం**

**అదనపు కలెక్టర్ రెవిన్యూ కె .వీరబ్రహ్మాచారి**

రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం చాలా సంతోషకరమని,నూతన చట్టంపై రైతులకు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ .నరసింహమూర్తి, స్థానిక ఇన్చార్జ్ తహసిల్దార్ రాగం ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి వెంకన్న,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ,పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, ధన్నసరి పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, రావుల మురళి, మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బుధరావుపేట గ్రామ కార్యదర్శి రజిత




**తోవ్వ, బుధరావుపేట, ప్రతినిధి, ఏప్రిల్, 25:**
గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధరావుపేట గ్రామంలో చలివేంద్ర కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి రజిత ప్రారంభించడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు, రైతులకు, ప్రయాణికులకు దాహం తీర్చడం కోసం మంచినీరు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఎండాకాలం చాలామంది ప్రజలు దాహంతో ఒక్కరి బిక్కిరి కావడంతో ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుధరావుపేట సి హెచ్ ఓ, హెల్త్ సీవో, ఆర్డినేటర్, ఎంపీహెచ్ఏ, పిఎస్, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్ పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ మహాసభను విజయవంతం చేయాలి





**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, ఏప్రిల్,25,**
: ఎల్కతుర్తి లో జరిగింది బిఆర్ఎస్ మహాసభ గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ కాస్త ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి షేక్ సుభాన్ బి మౌలానా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ కాలనీ కి చెందిన మారు పెల్లి సాలమ్మ మరియు బత్తిని ఎల్లమ్మ కెసిఆర్ మహాసభ గురించి చెప్పగానే ఆనందంతో వృద్ధురాలైన ఇద్దరు వ్యక్తులు వారి వంతు సహాయంగా వెయ్యి రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులు 2000 వేల రూపాయలు బిఆర్ఎస్ పార్టీకి అందజేయడం జరిగింది. వారికి బిఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి సోమరిపు రాజశేఖర్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేల మరి నాగరాజు, వార్డ్ మెంబర్ సోమరపు రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బత్తిని శాంతి కుమార్, సొసైటీ డైరెక్టర్ బత్తిని నరసయ్య, ఎస్సీ కమిటీ అధ్యక్షుడు బొల్లం వీరస్వామి, కార్మిక శాఖ అధ్యక్షులు చెడు పోక శ్రీను, ఎస్కే లతీ ఫ్, సోషల్ మీడియా మెంబర్స్ చెడిపోక అశోక్, విక్రమ్, బత్తిని శ్రీను, వెంకటేశ్వర్లు, రుద్రయ్య, ఎస్ కే సైదులు, ఎర్రబెల్లి సాయికుమార్, కొంగర రావు, అంబేద్కర్, వెంకన్న, చిరంజీవి, సాయి, కృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పాత కొత్త కాదు పార్టీకి పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వండి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి**

**పదవులు కాదు.... పార్టీకి పని చేస్తా - స్థానిక సంస్థల్లో గెలవాలంటే సమన్వయం చేయాల్సిందే**




**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 25**
పాత, కొత్త అనే విభేదాలను వీడి ఎంపీ ఎమ్మెల్యేలు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్ల యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో జరిగిన జై బాపు జై అంబేద్కర్, జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్లో కొత్తగా చేరిన వారికి అవకాశాలు ఇవ్వవద్దని అనడం లేదని అదే క్రమంలో ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలు నేతలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే అందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాను పుట్టిన నాటి నుంచే తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నానన్నారు. అందులో భాగంగానే నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా సేవలందిస్తున్నానన్నారు. భవిష్యత్తులో పార్టీలో గాని ప్రభుత్వంలో గాని పదవులు రావచ్చు రాకపోవచ్చు అని నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర నేతలు కనులు తెరిచి ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్న కార్యకర్తలకు సంక్షేమ పథకాలలో చోటు కల్పించాలన్నారు. కొంతమంది తనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని నాకు పదవి ముఖ్యం కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ప్రజాసేవ చేస్తానని మరో మారు ఉద్ఘాటించారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి చెప్పుడు మాటలను ప్రక్కకు పెట్టి గ్రామాల్లో పార్టీ పరిస్థితులను తెలుసుకొని పదవులతో పాటు సంక్షేమ పథకాలను అందించాలన్నారు

## ఉగ్రవాద దాడి అమానుషం

**ఆరుట్ల గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలి**




**తోవ్వ. ఏప్రిల్ 25**
ఉగ్రవాద దాడి అమానుష చర్య అని మాదిగ జేఏసీ కన్వీనర్ కంబాలపల్లి భాస్కర్ అన్నారు. శుక్రవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో విహారయాత్రకు వచ్చిన పర్యాటకులే లక్ష్యంగా పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలు నిర్వహించే లష్కరే తొయిబా అనుబంధ విభాగం ది రెసిస్టెంట్ ఫ్రంట్ దాడికి పాల్పడిందన్నారు ఈ ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్‌లో జరిగిన అతి పెద్ద ఉగ్రదాడి ఇదేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఏం డి యూసుఫ్ నాయనముపల్లి యాదయ్య గారు హామీర్ పంబలి దాసు ఖలీల్ శ్రీను షకీల్ చీమర్ల నర్సుంహా మంక్ పెంటయ్య మున్ను . శేఖర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ పర్యాటకులపై మారణహెూమానికి నిరసనగా ర్యాలీ




**పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్25:**
జమ్మూకాశ్మీరులోని పహల్గావ్ వద్ద హిందూ పర్యాటకులపై మారణహెూమానికి పాల్పడ్డ ఇస్లామిక్ ఉగ్రవాదుల చర్యకు నిరసనగా భారతీయ జీవిత భీమా ఏజెంట్లు శుక్రవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, పర్యాటకుల మతం అడిగి మరీ హిందువులను చంపడం హేయమైన చర్య అని వాపోయారు. ఉగ్రవాదుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూనే, దేశంలో ఉంటూ ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిని సైతం ఏరివేయాలని ప్రధాని నరేంద్రమోదీని డిమాండ్ చేశారు. ఏజెంట్ల ర్యాలీ అయ్యప్ప దేవాలయం కూడలి నుండి, అమర్ నగర్, శివాలయం, జెండా చౌరస్తా మీదుగా కమాన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏజెంట్ల సంఘం అధ్యక్షులు సాగి ప్రసాదరావు, రంగు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ తివారి, కోశాధికారి ఎడ్ల లక్ష్మణ్, జోనల్ ఉపాధ్యక్షులు ఎల్లంరాజు హన్మంత్ రావు, డివిజన్ ఉపాధ్యక్షులు యెల్లంకి శ్రీనివాస్, మంతెన కృష్ణ, బూర్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో డాక్టరేటు



**పెద్దపల్లి జిలా ఏప్రిల్ 25:**
ఇన్వెస్టిగేటింగ్ ది పొటెన్షియల్ అఫ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ ఇన్ ఎంజ్యూరింగ్ డాటా ఇంటిగ్రిటి అండ్ సెక్యూరిటీ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంలో పెద్దపల్లివాసికి డాక్టరేటు దక్కింది. జిల్లాకేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసరుగా విధులు నిర్వర్తిస్తున్న కొంతం శ్రీధర్ హర్యాణ రాష్ట్రంలోని నీలం యూనివర్సిటి నుండి డాక్టరేటును అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా సదరు అంశంలో పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. తన కష్టానికి తగిన గుర్తింపు రావడం ఆనందంగా ఉందని శ్రీధర్ తెలిపారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి





- రేపు బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ
- ఎల్కతుర్తి పరిసరాలు గులాబీమయం
- 6 అంబులెన్సులు, 12 వైద్య శిబిరాలు
- ఆవరణంలో 23 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు
- 1,200 టెంపరరీ మరుగుదొడ్ల ఏర్పాటు
- భారీఫ్లెక్సీలు, కటౌట్లు, గులాబీ తోరణాలు

# గులాబీ పండుగకు సర్వం సిద్ధం

**వరంగల్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ రజతోత్సవ పండుగకు సర్వం సిద్ధమైంది. ఎల్కతుర్తి పరిసరాలు గులాబీమయం అయాయి. లక్షలాదిగా తరలివచ్చే జనానికి తాత్కాలిక వసతి సౌకర్యాలు సిద్ధమయ్యాయి. మొత్తంగా గులాబీ పార్టీ 25 ఏండ్ల పండుగ అద్భుతంగా జరిగేలా ఏర్పాట్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడిన గులాబీ పార్టీ 25 ఏండ్ల పండుగకు లక్షలాది మంది తరలిరానున్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే ఈ సభ చరిత్రలో నిలిచిపోతుంది. 14 ఏండ్ల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, 2014 నుంచి పదేండ్లపాటు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన బీఆర్ఎస్ సుపరిపాలన మేళవింపుగా ఈ రజతోత్సవ మహాసభ ఆసాంతం ఉండనున్నది. బీఆర్ఎస్‌కు చెందిన జెండాలు, ఫ్లెక్సీలు, భారీ కటౌట్లతో ఎల్కతుర్తి పూర్తిగా గులాబీశోభను సంతరించుకుంది. మహాసభ ప్రాంగణానికి వచ్చే అన్ని దారుల్లో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలతో ఉన్న జెండాలతో ఆ ప్రాంతం మొత్తం గులాబీ మయమైంది. ఎల్కతుర్తి ప్రధాన జంక్షన్‌లో పెట్టిన కేసీఆర్ భారీ కటౌట్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. వేదిక ముందు 25 వసంతాల బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ కటౌట్లు విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అభిమానులు, కార్యకర్తలు అక్కడ ఉత్సాహంగా ఫొటోలు దిగుతున్నారు.**



### బీఆర్ఎస్ నేతల నిర్విరామ కృషి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలు, సూచనలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యవేక్షణలో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గ్యాదరి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లు జరిగాయి. నేతల నిర్విరామ కృషితో సర్వం సిద్ధమైంది.

### ఎల్కతుర్తి రోడ్లకు కొత్తరూపు

బీఆర్ఎస్ మహాసభతో ఎల్కతుర్తి పూర్తిగా కొత్త రూపును సంతరించుకున్నది. బండ్ల బాటలు పెద్ద రోడ్లుగా మారాయి. పెద్ద రోడ్లు మరింత బాగా తయారయ్యాయి. ఎల్కతుర్తిలోని దాదాపు 10 కిలోమీటర్ల దూరం వరకు అన్ని రోడ్డు మార్గాల్లో చెత్తను, ముండ్ల చెట్లను తొలగించారు. ప్రతి రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు. రైతుల పొలాల్లో ఎక్కడా ఒక్క పిచ్చి మొక్క కనిపించకుండా, ముండ్లకంప లేకుండా చదనయ్యాయి. బీఆర్ఎస్ మహాసభ కోసం రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు. ఎల్కతుర్తి పరిసర ప్రాంతాల్లోని ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నది. బీఆర్ఎస్ మహాసభతో ఎల్కతుర్తికి కొత్త గుర్తింపు వచ్చిందని అంటున్నారు.

### 1,213 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ

ఎల్కతుర్తిలోని 1,213 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం సిద్ధమైంది. 500 మంది కూర్చునే సామర్థ్యంతో వేదిక గులాబీ రంగులతో అద్భుతంగా తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట-పాట కోసం ప్రత్యేకంగా మరో వేదికను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే దాదాపు 50 వేల వాహనాల కోసం 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. మహాసభ ప్రాంగణంలో వాహనాలు, ప్రజలు వచ్చేందుకు వీలుగా గ్రీన్, రెడ్ కార్పెట్లు ఏర్పాటుచేశారు. మహాసభకు ముందుగా వచ్చిన వారు కూర్చునేలా లక్షకుపైగా కుర్చీలను ఏర్పాటు వేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. పగటిపూటను తలపించేలా వెలుగులు విరజిమ్మేలా లైట్లను అమర్చారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు. కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20/50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటుచేశారు.

# అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

**టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**

**అంబేద్కర్ పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ.**

**మాజీ మంత్రివర్యులు విజయరామారావు**

**అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ.బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 25**

భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రివర్యులు శ్రీ గుండె విజయ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ హాజరైనారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినది. ఇప్పుడు కూడా ఆగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మొలుగుతున్నది.ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలి.., అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపు ఇవ్వడం జరిగినదని అన్నారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మ ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఏప్రిల్ 25 :**

ములుగుజిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు అధ్యక్షన షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల అమలుకై మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు,రక్షణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్టిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతలలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములుమరికాల(జెడ్), అంకన్నగూడెం(జెడ్), వాడగూడెం(జడ్)వీరభద్రారం(జడ్), వెంకటాపురం(జడ్)లలో వలస గిరిజనేతరులు భూములను ఆక్రమించి అక్రమ పట్టాలను పొందారని,సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీరణ చట్టం(పెసా)అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.ఆదివాసి ప్రాంతాలలో పంచాయతీ రాజ్ సంస్థల మౌలిక స్వరూపం వాటి అధికారాలు సూచించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దిలీప్ సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించిందని అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతలలో గ్రామసభలకు విస్తృత అధికారాలు సిఫార్సు చేస్తూ భూరియా కమీటి 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు.పీసా నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సోడి గోపి,కేక్కెం తేజ,సూరిటి నవదిప్,మిడియం అర్జున్,బొగ్గుల రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ ముస్లింల ప్రత్యేక ప్రార్థన



**రాయపర్తి ,ఏప్రిల్ 25** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం పహల్గాం ఉగ్ర వాదుల దాడిలో చనిపోయిన భారతీయుల అందరి కోసం ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేసి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని వారి అందరికీ స్వర్గాన్ని ప్రసాదించాలని ఆ అల్లాను వేడుకోవడం జరిగినది. అలాగే ఎవరైతే చనిపోయినారో వారి అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరడం కూడా జరిగినది. ఉగ్రదాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై తగు కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఎండి నయీమ్, ఎండి రఫీ, ఎండి గౌస్ పాషా, ఎండి ఉస్మాన్, రియాజ్, రాయపర్తి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సేవకు మారుపేరు

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రునాయక్**

**- జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**




**మరిపెడ,ఏప్రిల్25 :**

ఆర్యవైశ్యులు అంటే సేవకు మారుపేరుఐక్యతకు పెట్టింది పేరని,వివాదాలకు దూరంగా ఉంటూనే,సమాజా నిర్మాణంలో భాద్యతయుతమైన పౌరులుగా ఉంటారని,కష్టపడి పనిచేసి అభివృద్ధి చెంది ఇతరులకు ఉపాధి కల్పిస్తూనే సమాజ సేవలో ముందు ఉంటారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్‌రాంచంద్రునాయక్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో భార్గవి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్,మాజీ హాక చైర్మన్ మచ్చ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఇప్పటికే అనేక హామీలను ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు.స్థానిక ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరించాలని కోరగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్,కోశాధికారి సామ రామ్మూర్తి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరెల్లి సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు,ముఖ్య సలహాదారులు,రీజియన్ అండ్ జోన్ చైర్మన్లు,అనుబంధ కమిటీలు యువజన విభాగం,వాసవి సేవాదళ్ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.మరిపెడ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తీపిరిశెట్టి గోవర్ధన్ రావు,ప్రధాన కార్యదర్శి తల్లాడ సురేష్,కోశాధికారి బుద్ధ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమశ్రీనివాస్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శులు,ఇతర కమిటీ మెంబర్లు,మరిపెడ ఆర్యవైశ్య యువజన సంఘం,మరిపెడ ఆర్యవైశ్య మహిళా సంఘం,మరిపెడ పట్టణ ఆర్యవైశ్య సంఘం,పట్టణ యువజన సంఘం సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మచ్చ వెంకటనరసయ్య,తీపిరిశెట్టి శ్రీనివాస్,ఉప్పుల నాగేశ్వరరావు,కందిబండ ప్రసాదు,కార్లపాటి మధు,తల్లాడ మధు,కాంత రావు,ఓబిలి శెట్టి వేణు,పులి శ్రీనివాస్,పువ్వాడ హరి ప్రసాద్,చకిలీల పురుషోత్తం,గుడిపాటి వరప్రసాద్, కిరణ్,అన్ని మండలాల ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొవ్వ

సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి 01 సంచిక 270 , తేదీ, 26-04-2025




## అవ్వ ఎట్లున్నావ్ .... 4 వేల పింఛన్ వస్తుందా ....

### లేదు బిడ్డ అన్ని దొంగ మాటలు చెప్పిండ్రు ....

### రేవంత్ పాలనా బాగాలేదు ... మల్లి కేసీఆర్ పాలనే రావాలి బిడ్డ

### బి ఆర్ఎస్ రజోతోత్సవ సమావేశంలో మాజీ మంత్రి "ఎర్రబెల్లి" తో గ్రామీణ అవ్వ మాట మంతి



తొవ్వ పాలకుర్తి ,ఏప్రిల్ 23:
అవ్వ ఎట్లున్నావ్ ... పింఛన్ 4 వేలు వస్తుందా, రేవంత్ రెడ్డి ఇస్తానన్నాడు కదా ... కేసీఆర్ పాలనా బాగుందా ... రేవంత్ రెడ్డి పాలనా బాగుందా అంటే దొంగ మాటలు చెప్పి ఓట్లు వేసుకున్నారు అంటూ అవ్వ సమాధానం ఇవ్వడం తో పార్టీ నాయకుల్లో నవ్వులు పూసాయి పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి దయాకర్ రావు మాజీ ఉప ముఖ్య మంత్రి రాజయ్య తో కలిసి ఘనాపూర్ నియోజకవర్గాల్లో గ్రామాల్లో సన్నాహక సమావేశం నిర్వహించగా ఈ ఆసక్తికర సన్నివేశము జరిగింది .అనంతరం పార్టీ నాయకులతో ఈ నెల 27 న జరుగబోయే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను జన సమీకరణ ను నిర్వహించారు -

## ఎన్ హెచ్ ఆర్ సి యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్

తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ ,ఏప్రిల్ 25:



ఎన్ హెచ్ ఆర్ సి యాదాద్రి భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్ ను నియామకం చేసినట్టు ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలంగాణ స్టేట్ చైర్మన్ బుర్ర రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డివిజనల్ స్థాయి ఆత్మీయ సమావేశం ఈ నెల 27 వ తేదీ ఆదివారం నాడు జరగనుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నటువంటి ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలంగాణ స్టేట్ చైర్మన్ బుర్ర రమేష్ తెలంగాణ స్టేట్ మహిళా వింగ్ చైర్మన్ కమలాబాయి వస్తున్నారని ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్స్ తరలి రావలసిందిగా విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు .

## హైదరాబాద్‌లో 200 మందికి పైగా పాకిస్థానీయులు

తొవ్వ,ఎల్బీనగర్ ప్రతినిధి,ఏప్రిల్ 25బీ
పాకిస్థానీయులను వెనక్కి పంపాలని రేవంత్ ప్రభుత్వానికి అమిత్ షా ఆదేశాలు జారిచేసారు.పాకిస్థానీయులను వెనక్కి పంపండి.. రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు పంపింది.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ.ఈ విషయమై ఆయా రాష్ట్రాల సీఎంలకు ఫోన్ చేసిన అమిత్ షా.కాగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టిన పోలీసులు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో ఉద్యమం చేద్దాం ..

## మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ .

తొవ్వ ,నెల్లికుదురు ,ఏప్రిల్ 23:




రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో ప్రజలతో కలిసి ఉద్యమం చేద్దామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్లో జై బాపు, జై భీమ్, జై సం విధాన్ ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు శ్రీ.రాహూల్ గాంధీ  జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో  నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి . పాల్గొని మాట్లాడుతూభారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు, అంబెద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారుఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే  కృతజ్ఞతలు తెలియజేశారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్ల యాదవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా నేత నాయిని సత్యపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుతుళ్ళ నరేందర్, జాగిరి యాక సాయిలు, కాలేరు మల్లేశం, జెల్ల వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు వెంట ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలి

## ఏఐటియుసి మండల అధ్యక్షుడు యాసం వెంకన్న



తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 25

రోడ్డు వెంట ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని ఏఐటియుసి మండల అధ్యక్షుడు యాసం వెంకన్న కోరారు. శుక్రవారం మండలంలోని నైనాలలో గ్రామపంచాయతీ సమీపంనుంచి మాల బజార్ మీదుగా పార్వతమ్మ గూడెం కి వెళ్లే రోడ్లో దారికి కిరువైపులా ముళ్ళ కంపలు అలుముకొని ప్రజలకు, పశువులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి ముళ్ళ పొదలను తొలగించాలని డిమాండ్ చేశారు.మాల బజార్లో విద్యుత్తు వెలుగులు(వీధి దీపాలు)లేక అంధకారంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంగ బిక్షం,ఆకుల బక్కులు, ఉప్పలయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

శనివారం 26-04-2025

# అనుమతులు లేకుండా వేల క్యూబిక్ మీటర్ల మట్టి అక్రమ రవాణా...

## -సోలం వారి కుంటలో 20వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు..

## -ప్రజా పాలన..ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకు అడ్డు కట్ట పడేనా!!!

**-అధికారులకు మట్టి దొంగలు కనపడలేదా..!**

**-తెలిసినా చర్యలకు ఉపక్రమించే సాహసం చేయుడం పోవడానికి కారణం ఎవరు ?**

## - జర్నలిజనికి మచ్చ తెస్తున్న మట్టి ఘనుల పై ప్రజలలో చిత్కారం

తొవ్వ,బయ్యారం,ఏప్రిల్ 25:



మండలంలోని బయ్యారం రెవెన్యూ గ్రామ పరిధిలో సోలం వారి కుంటలో గత కొన్ని నెలలుగా మట్టి తవ్వకాలు కొంత మంది విలేకరుల ముసుగు వేసుకొని కొనసాగిస్తూ ఉన్నారు.సమాజంలో జరిగే అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు వార్తల రూపంలో అధికారులకు,ప్రజలకు చేరువ చేయడంలో వీరి పాత్ర ఎంతో ముఖ్యం కానీ మండలంలో అందుకు భిన్నంగా కొంతమంది జర్నలిజమనే పదానికి కీడు తెస్తూ ప్రశ్నించే వారిపై అపకీర్తి అంటగడుతూ నీతి సుద్దులు వల్లవేస్తు జనం ముందు పోజులు కొడుతూ వీరి చీకటి దందాలు చేస్తూ అధికారులు మందలిస్తే.. జర్నలిస్టుల ముసుకు ధరించి ఈ అక్రమ మట్టి, ఇసుక దందాలు అనేక సంవత్సరాలుగా నడిపిస్తు లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటూ మండలంలో మేమే మెయిన్ విలేకరుల మంటు మండలంలో పలువురు అధికారుల వద్ద షో లు చేస్తూ ఉన్నారని స్థానిక జనం చర్చించు కుంటున్నారు. వీరు చేసే అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని విలేఖరులను ప్రజల వద్ద,అధికారుల వద్ద నవ్వుల పాలు చేయడం వారి వంతుగా మారింది.జర్నలిస్టు వృత్తి కే మాయని మచ్చల తయారు అయ్యారు.దీనితో మండలంలో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేసే వారిని విలేకరులంటారా...జనం వీరిని చిదరించుకుంటున్నారు.సోలం వారి కుంటలో సుమారుగా 9 వేల చదరపు



గజాలలో,పది మీటర్ల ఎత్తుతో జేసిబీ మిషన్ తో సుమారుగా 15 నుండి 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మైనింగ్, రెవిన్యూ శాఖ, ఐ.బి అధికారుల అనుమతులు లేకుండా మట్టి అక్రమ వ్యాపారం ఈ మట్టి దొంగలు కొనసాగిస్తున్నారు.ఇంత జరుగుతున్నా, అధికారులకు కనపడలేదా..లేదా వారికి అంతా తెలిసే నడిచిందా అని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు ఒకటి,రెండు రోజులలో ట్రాక్టర్ లలో లారీల్లో తరలింపు జరిగిందా అంటే,,కాదు కాదు నెలల తరబడి మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా...అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదు... అధికారుల తీరు పై ప్రజలలో మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. ప్రజా పాలన..ప్రజా ప్రభుత్వం లో ఇప్పటికైనా సోలేం వారి కుంట అలాగే మండలంలో చిన్న చెరువులు,కుంట లలో మట్టి ఎంత అక్రమ రవాణా కు గురైందో,సర్వే చేసి వాహనాలను సీజ్ చేసి, ఎంత మట్టి తస్కరణ కు గురైందో అంతకు డబుల్ ఫైన్ వేసి ప్రభుత్వ ఆదాయానికి నిధులు సమాకూర్చుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా మండల,జిల్లా అధికారులు స్పందించి మట్టి దొంగల పనికి కళ్లెం వేసి, ప్రకృతినీ, సహజ వనరులను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.